# RAF SECTOR
## NEWS CLIP
30/03/19

**TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING**

**Eenadu (kadapai,AP.)**

# ప్రత్యేక బలగాల కవాతు



కొండాపురంలో కవాతు నిర్వహిస్తున్న ప్రత్యేక బలగాలు

**కొండాపురం, న్యూస్‌టుడే:** ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలని సీఐ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లప్రొద్దుటూరు, సుగుమంచిపల్లె, బుక్కపట్నంలో ఎస్సై రాజారెడ్డి ఆధ్వర్యంలో, కొండాపురంలోని సీఎంఆర్ కాలనీ, రామచంద్రానగర్, మెయిన్‌రోడ్డు, శాంతినగర్ చౌటిపల్లె, గండ్లూరు పునరావాస కాలనీల్లో సీఐ ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు.

Andhra Jyoti (Kadapa,AP.)

# ధైర్యంగా ఓటు వేయండి



వాగలేరు గ్రామంలో పోలీసు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

వేముల, మార్చి 29 : ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని వేముల ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని వాగలేరు, గొల్లలగూడూరు, వి కొత్తపల్లె, దుగ్గన్నగారిపల్లె గ్రామాలలో పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాలతో ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎవరైన అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అలాగే ఓటర్లు ఓటు వేసేటప్పుడు ఎవరైన బయభ్రాంతులకు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కావున ఓటర్లు ఎవరికి భయపడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు మునిరెడ్డి, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## సింహాద్రిపురం..

సింహాద్రిపురం, మార్చి 29 : మండలంలోని బలపనూరు, అంకాళమ్మగూడూరు, కోవరంగుట్టపల్లె గ్రామాల్లో శుక్రవారం సింహాద్రిపురం ఎస్ఐ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 11వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎటువంటి భయాందోళనలకు ప్రజలు గురికాకుండా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో గ్రామాల్లో కాతు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రజలకు వివరించారు.

# Photos of Deployment/ Fam-Ex Of RAF











**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**